ముగ్గుల పోటీ విజేతకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దంపతులు

ముగ్గులు మన సంస్కృతికి ప్రతీక

● ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు,జనవరి16 :ముగ్గులు మన సంస్కృతికి ప్రతీకని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సంకాంత్రి పురస్క రించుకొని మండల కేంద్రంలో జడ్పీటీసీ నారబోయిన స్వరూపా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముగ్గులను పరిశీలించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముగ్గులు వేయడం తెలుగువారి సంప్రదాయమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుభం శ్రీనువాస్‌రెడ్డి, నారబోయిన రవిముదిరాజ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

అంగన్‌వాడీ టీచర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

మాల్, జనవరి 16 : చింతపల్లి మండలం ఎం. మల్లేపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వైద్యుల వసంత సోమవారం గుండె పోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మంగళవారం గ్రామానికి వెళ్లి వసంత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంగన్‌వాడీ టీచర్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన వెంట నాయకులు వంగాల ప్రతాప్‌రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్ ఉన్నారు.

బీఆర్ఎస్ కుటుంబానికి పరామర్శ

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రమావత్ శ్రీధర్ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గ్రామానికి వెళ్లి శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, నాయకులు ముచ్చర్ల ఏడుకొండల్, శ్రీకాంత్, జగన్, బురం గుర్వయ్య, ముచ్చర్ల సత్యనారాయణ ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : జడ్పీటీసీ రాంరెడ్డి

తిప్పర్తి, జనవరి16 : యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని తిప్పర్తి జడ్పీటసీ పాశం రాంరెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని మామిడాల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాల్గొని ప్రథమ బహుమతి పొందిన నకిరేకల్ జట్టుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేసిన రూ. 25 వేలు, షీల్డ్ అందజేశారు. రెండో బహుమతి మామిడాల జట్టుకు రూ. 20వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, సర్పంచ్ బొల్లెద్దు నాగరాణి, ఎంపీటీసీ సిరివెన్నెల, నాయకులు జాకటి మోష, శ్రీనివాస్, కరుణాకర్, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తండ్రిపై కొడుకు హత్యాయత్నం

తిప్పర్తి, జనవరి 16 : మండలంలోని దుప్పలపల్లి గ్రామంలో సోమవారం తండ్రిపై కొడుకు హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తిప్పర్తి ఎస్ఐ ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. దుప్పలపల్లి గ్రామానికి చెందిన విశ్వనాధుల నాగాచారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు కోటేశ్ మద్యానికి బానిసై నిత్యం తల్లిదండ్రులను డబ్బులు ఇవ్వమని వేధించేవాడు. సోమవారం వారు డబ్బులు ఇవ్వక పోవడంతో గొడ్డలితో తండ్రిపై దాడి చేశాడు. దాంతో నాగాచారి తలకు గాయమైంది. చికిత్స నిమిత్త నల్లగొండ ఆసుపత్రి కి తరలించారు. ఆసుపత్రిలో నాగాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వెంటనే రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

గుర్రంపోడ్, జనవరి 16 : మండలంలోని నడికూడ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ముగిశాయి. పోటీల్లో జిల్లా నుంచి 50 జట్లు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో కోదండాపురం, రెండో స్థానంలో నడికూడ అంబేద్కర్ యూత్ జట్టు. మూడో స్థానంలో బసిరెడ్డిపల్లి జట్టు నిలిచినట్లు నిర్వాహకులు కలకొండ శ్రీకాంత్, దాసరి సైదులు, కొమ్ము శంకర్ తెలిపారు. విజేతలకు బహుమతులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వెలగపురి కరుణాకర్‌రావు అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వడ్డెగోని యాదగిరి గౌడ్, సర్పంచ్ ఎండీ సత్తార్, ఎంపీటీసీ కలకొండ అనితాకళ్యాణ్, దాసరి నరేశ్, కలకొండ కిరణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందచేత

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని నాయకునితండాలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మెరావత్ బిచ్యాలు, మునినాయక్, పద్మామోతీనాయక్, సపావత్ రంగా, సేవానాయక్, తులస్య, రమేశ్, బాలచందర్, రమేశ్ పాల్గొన్నారు.

31లోపు ఈకేవైసీ చేయించుకోవాలి :డీటీసీఎస్

చందంపేట, జనవరి 16 : రేషన్ కార్డు దారులు ఈ నెల 31 లోగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని డీటీసీఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డు దారులతో పాటు కుటుంబ సభ్యులు రేషన్ డీలర్ల వద్ద ఉన్న ఈ-పాస్ మిషన్ ద్వారా ఈకేవైసీ చేయించుకోవచ్చన్నారు. ఈ విషయమై డీలర్లు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు.

'దళితబంధు నిధులు విడుదల చేయాలి'

దేవరకొండ, జనవరి 16 : గత ప్రభుత్వం దళితబంధు పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం దళితబంధు పథకం మొదటి విడుతగా నిధులు విడుదల చేసిందని, రెండో విడుతగా ప్రతి నియోజకవర్గానికి 1100 మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందించినట్లు తెలిపారు. వారికి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. దళితబంధు పథకాన్ని రద్దు చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నల్లగొండ సిటీ, జనవరి 16 : లయన్స్ క్లబ్ ,శేఖర్స్ ఇనిస్టిట్యూట్, సత్యసాయి యోగా సేవా కేంద్రం సహకారంతో కనగల్ మండలం దొరేపల్లి గ్రామంలో సోమవారం వైద్య శిబిరం, యోగా, విద్యార్థులకు కేరియర్ గైడెన్స్‌ను నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, నాగేశ్వరరావు గురుజీ,కుంభం నర్సిరెడ్డి, శంకరయ్య,డాక్టర్ నీలకంఠం శేఖర్, చీదేటి నర్సిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడను క్లీన్ సిటీగా మార్చాలి

● ఎమ్మెల్యే బీఎల్ఆర్

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 16 : మిర్యాలగూడను క్లీన్ సిటీగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వాహనాలతో ప్రతి వాడకు వెళ్లి చెత్త సేకరించాలని, ఈ విషయంలో కార్మికులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అధికారులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

లక్ష్మతినాయక్ సేవలు వెలకట్టలేనివి

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి లక్ష్మతినాయక్ చేసిన సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు లక్ష్మతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ వారు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివంగత లక్ష్మతినాయక్ పేరు మీద అతడి కుమారుడు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు విద్యా, వైద్య సదుపాయం అందించడం అభినందనీయమన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సక్రూనాయక్ మాట్లాడుతూ లక్ష్మతినాయక్ ట్రస్ట్ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, ఎంఈఓలు బాలాజీనాయక్, ఛత్రునాయక్, ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పద్మ, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, నానిన్యనాయక్, ఉమాకర్ రెడ్డి, హనుమంతునాయక్, హాతీరాంనాయక్, వెంకన్న, గోపీనాయక్, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

జైపాల్‌రెడ్డి జీవితం ఆదర్శనీయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జనవరి 16: ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి జయంతిని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ఆదర్శనీయమన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మాచర్ల సైదులు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, వెంకన్న, పాల్గొన్నారు.

ఎస్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎస్టీయూటీఎస్ డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం నల్లగొండ, యాదాద్రి జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొనకంచి వీరరాఘువులు, ఒంటెద్దు భిక్షంరెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్లూరి రమేశ్, దేవులపల్లి గిరీశం పాల్గొన్నారు.

నాగలక్ష్మి మృతికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి సంతాపం

హాలియా, జనవరి 16 : అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్ బెడుదూరి వెంకటరెడ్డి సతీమణి నాగమణి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గ్రామానికి వెళ్లి నాగమణి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో అనుముల, తిరుమలగిరిసాగర్ ఎంపీపీలు సుమతీపురుషోత్తం, ఆంగోతు భగవాన్‌నాయక్, మాజీ ఎంపీపీ అల్లి నాగమణిపెద్దిరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోశం శ్రీనివాస్‌గౌడ్, పెద్దగూడెం మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు వడ్డె సతీశ్‌రెడ్డి, షేక్ జానీ, జలీల్, కున్‌రెడ్డి కృష్ణారెడ్డి ఉన్నారు.

నంబర్‌ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు : సీఐ

మిర్యాలగూడ, జనవరి 16 : నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ రాఘవేందర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న ఏడు ద్విచక్ర వాహనాలు, కారును పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు ఉండాలని, ప్రతి వాహనదారుడు ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్ వెంట తీసుకెళ్లాలని సూచించారు.

చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ మృతి

తిప్పర్తి, జనవరి 16 : తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుర్రభారతి (48) నవంబర్ 1న మల్లేపల్లి వారిగూడెం వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడింది. దాంతో ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలికి పాప, బాబు ఉన్నారు. కుమార్తె కృతిక్ పవర్‌నాయక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మ తెలిపారు.

హెల్మెట్ల పంపిణీ

తిప్పర్తి, జనవరి 16 : మండలంలోని యర్రగడ్డల గూడెం గ్రామానికి చెందిన తాటి కొండ నర్సిరెడ్డి, ఆండాలు కుమారుడు సిద్ధార్థ జ్ఞాపకార్థం తల్లి దండ్రులు సుమారు 30 మంది యువకులకు హెల్మెంట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి దంపతులు మాట్లాడుతూ తమ కుమారుడు గతేడాది జూన్‌లో నల్లగొండ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని, హెల్మెట్ లేక పోవడంతోనే తలకు గాయమై మృతి చెందాడన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెటు తప్పనిసరిగ్గా ధరించాలని కోరారు.

ఆర్థిక సాయం

శాలిగౌరారం, జనవరి16 : వల్లాల గ్రామానికి చెందిన బోనగిరి రాంరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేలు అందజేశారు. సర్పంచ్ షేక్ ఇంతియాజ్, మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, చామల మహెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రిస్టియన్ సర్వీస్ సొసైటీ మండల కార్యవర్గం ఎన్నిక

కొండమల్లేపల్లి, జనవరి 16 : యునైటెడ్ క్రిస్టియన్ సర్వీస్ సొసైటీ మండల కొత్త కార్యవర్గాన్ని కమిటీ స్టేట్ కన్వీనర్ కోనేరు ప్రభుప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎలీషా, ఉపాధ్యక్షుడిగా ఆర్. జకరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్. వంశీరాజ్, సహాయ కార్యదర్శిగా వై. మత్తయ్య, కోశాధికారిగా షాలోంరాజు, గౌరవాధ్యక్షుడిగా ఎన్. దయాకర్, సలహాదారులుగా ఎన్. డానియల్ రాజు, వై సామ్యూల్, పి. అదిరాము, కార్యవర్గ సభ్యులుగా కె. ఫిలిప్స్, బి. మత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

షాపల్లి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు రండి

మంత్రి కోమటిరెడ్డికి అర్చకుల ఆహ్వానం

మంత్రి వెంకట్‌రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి జనవరి 16 : మండలంలోని షాపల్లి కమలాద్రి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నర్సింహచార్యులు, రాకేశ్ చార్యుల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 20 నుంచి 30 వరకు ఉత్సవాల్లో 25న స్వామివారి కల్యాణ మహోత్సవం ఉన్నందున కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోర ఎమ్మెల్యేను కోరారు. తప్పకుండా వస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆయనవెంట మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి ఉన్నారు.

కారు బోల్తా.. ఇద్దరి దుర్మరణం

అరవింద్, రాఘవేందర్(ఫైల్)

మాల్, జనవరి16: కారు అదుపు తప్పి పల్టీ కొడుతూ రోడ్డుపక్క విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని పోలేపల్లి గేటు సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలం కురంపల్లి గ్రామానికి చెందిన దార్ల అరవింద్(22), పోలోజు రాఘవేందర (29) అదే గ్రామానికి చెందిన దార్ల ప్రభాకర్‌తో కలిసి కారులో మాల్‌కు వచ్చారు. పనులు ముగించుకొని కురంపల్లికి తిరుగు ప్రయాణమయ్యారు. పోలేపల్లి గేట్ సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి పల్టీలు కొడుతూ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న అరవింద్, రాఘవేందర్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ప్రభాకర్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. వీరు ఇత్తడి బిందెలు తయారు చేసే పనులు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ దవఖానకు తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపారు.

బైక్ అదుపుతప్పి యువకుడు ..

వేములపల్లి : బైక్ అదుపుతప్పి రైస్ మిల్లు గోడను ఢీకొనడంతో మునుగోడు మండలం కలవలపల్లి గ్రామానికి చెందిన వంటెపాక స్వామి(25) మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని శెట్టిపాలెం శివారులో నార్కట్‌పల్లి– అద్దంకి హైవేపై సోమవారం రాత్రి జరిగింది. ఏఎస్ఐ నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. వంటెపాక స్వామి ప్లంబర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం మిర్యాలగూడకు బైక్‌పై వెళ్లిన స్వామి పని ముగించుకొని సాయంత్రం ఇంటికి వెళ్తుండగా శెట్టిపాలెం శివారులో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న మహేశ్వరి మిల్లు గోడకు ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి శ్రీరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మంగళ పల్లి విద్యార్థిని

దోరేపల్లి వర్షిణి

నకిరేకల్, జనవరి 16: మండలంలోని మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి దోరెపల్లి వర్షిని జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కర్ర వీరారెడ్డి, పీఈఓ చింతకాయల పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఆమె పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ధనుశ్ ఎంపిక

మాస్టర్ ధనుశ్

మిర్యాలగూడ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన కాకునూరి కృష్ణగౌడ్ కుమారుడు మాస్టర్ ధనుశ్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీనగరంలో ఈ నెల 17న జరిగే జాతీయ స్థాయి ఫుట్ పోటీల్లో ఆయన మన రాష్ట్రం తరఫున ఆడనున్నట్లు పేర్కొన్నారు. ధనుశ్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.

క్రీడాకారులకు జెర్కిన్లు అందజేత

దామరచర్ల, జనవరి 16 : మండలంలోని వాచ్యాతండాకు చెందిన 30 మంది క్రీడాకారులకు గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు శశాంక్ జర్కిన్లను అందించారు. వాటిని తండా సర్పంచ్ లావూరి శ్రీనూనాయక్ మంగళవారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మేగ్యానాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

సంబురంగా సంక్రాంతి వేడుకలు

● జిల్లా వ్యాప్తంగా పండుగశోభ
● ఆలయాల్లో భక్తుల సందడి

మర్రిగూడ : విజేతకు బహుమతి అందిస్తున్న జడ్పీటీసీ సురేందర్, గుర్రంపోడు : బహుమతులు అందిస్తున్న అన్నెపర్తి శివాజీశర్మ

రామగిరి, జనవరి 16: సంక్రాంతి వేడుకలు సోమ, మంగళవారాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజలు వైభవంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున మహిళలు రంగ వల్లులు వేసి వాటిలో గొబ్బెమ్మలను పెట్టి సంస్కృతిని చాటారు. అనంతరం ఆలయాలకు వెళ్లి దేవతామూర్తులను దర్శించుకున్నారు. చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర ఆలయం, వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి ఆలయం, నల్లగొండలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు.

ముగ్గుల పోటీలు

అడవిదేవులపల్లి : మండలంలోని బాలాజీతండా, జిలకరకుంటతండా, హామూతండాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల చినరామయ్య, సర్పంచ్ ఫకీరానాయక్, ఎంపీటీసీ కాంతికృష్ణకాంత్, నాయకులు కుర్ర శ్రీను, అశోక్‌నాయక్, దశరథ్, మోతీలాల్, బాలూనాయక్, చాంప్లనాయక్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని ఖుదాభక్షిపల్లిలో పీఎస్సార్ యువసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు జడ్పీటీసీ పాశం సురేందర్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండు గౌడ్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మాగిరేశ్,వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : మండలంలోని చామలేడు గ్రామాని చెందిన శాస్త్రవేత్త అన్నెపర్తి రాధకృష్ణశర్మ జ్ఞాపకార్థం సోమవారం క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు అన్నెపర్తి శివాజీశర్మ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దోటి చంద్రమౌళి, నాయకులు మామిడి పెద్దులు, బొడ్డుపల్లి యాలాద్రి, మల్లయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ రామాలయం వద్ద కొండ భాస్కర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్ఐ వీరశేఖర్ బహుమతులు అందించారు. వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, నాయకులు బొల్లం సైదయ్య, రంగారెడ్డి, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

రేగట్టెలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

నల్లగొండ సిటి జనవరి 16 : అయోధ్య రాముడి అక్షింతలను కనగల్ మండలంలోని రేగట్టె గ్రామంలో మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామ మందిర భక్తుడు తిరందాసు గోపి, కర్నాటి శ్రీను,గంజి వెంకటేశం, శ్రీకాంత్, శివశంకర్, నరేశ్ ఉన్నారు.

హాలియాలో నగర సంకీర్తన

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని గంగారెడ్డినగర్ కాలనీ వాసులు మంగళవారం నగర సంకీర్తన నిర్వహించారు. కాలనీ నుంచి హాలియాలోని కోదండ రామాలయం వరకు శ్రీరాముడిని కీర్తిస్తూ భజనలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, భూపాల్‌రెడ్డి, కత్తి వెంకట్‌రెడ్డి, గోవిందరెడ్డి, నారాయణమ్మ, అంజయ్య పాల్గొన్నారు.

జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : జాగృతి జిల్లా కన్వీనర్ దేవేందర్

రామగిరి, జనవరి 16: హైదరాబాద్ శేరిలింగంపల్లి అల్విన్‌కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ బోనగిరి దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ దిక్సూచి జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం చేయడం బాధకరమన్నారు.

మిర్యాలగూడ : ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సమాజమంతా ఎంతగానో గౌరవించుకునే జయశంకర్‌సార్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధనుర్మాసోత్సవాలు పరిపూర్ణం

● అమ్మవారికి ఒడి బియ్యం పోసిన మహిళలు

పవళింపు సేవలో స్వామి, అమ్మవార్లు

రామగిరి, జనవరి 16: నల్లగొండలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో డిసెంబర్ 14న ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రముఖ ప్రవచకులు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు పూజలు జరిగాయి. అనంతరం లక్ష్మీ పూజ, అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ జె.జయరామయ్య, అర్చకులు అర్చకులు శఠగోపాచార్యులు, రఘునందనాచార్యులు పాల్గొన్నారు. అలాగే సోమవారం రాత్రి గోదారంగనాథుల పవళింపు సేవను నిర్వహించారు.

టీఎస్ ఆర్టీసీకి భారీ రాబడి

రెండ్రోజుల్లో రూ.2.80 కోట్ల ఆదాయం

నల్లగొండ సిటీ, జనవరి 16 : సంక్రాంతి పండుగ ఆర్టీసీకి కలిసొచ్చింది. ఈనెల 13,14 తేదీల్లో నల్లగొండ రీజియన్ పరిధిలో రూ.2.80 కోట్ల ఆదాయం సమకూరింది. అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం 400 అదనపు బస్సులను నడిపించారు. ము ఖ్యంగా హైదరాబాద్ నుంచి ఉమ్మడి జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్ చేరవేసేందుకు ప్రత్యేక బస్సులు నడిపారు.

–నల్లగొండ రీజియన్‌కు

ఈనెల 13న రూ.1.58 కోట్ల ఆదాయం రాగా 14న రూ. 1.22 కోట్ల ఆదాయం సమకూరింది. 13న 2.64 లక్షలు, 14న 2.06 లక్షలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా మహిళలకు ఉచిత ప్రయాణం ఉండడంతో పెద్ద సంఖ్యలో బస్సులో ప్రయాణించినట్లు పేర్కొన్నారు

గతం కంటే పెరిగిన ఆదాయం

గతేడాది సంక్రాంతికి 13న రూ.1.38 కోట్ల ఆదాయం రాగా 14న 1.7 కోట్ల ఆదాయం వచ్చింది. ఈసారి మహాలక్ష్మి పథకంతో ఆదాయం పెరగడంతో పాటు ప్రయాణికుల సంఖ్య పెరిగింది.